క్లుప్తంగా

నూతన కార్యవర్గం ఎన్నిక

చిట్యాల: మండలంలోని వెంబాయి గ్రామంలో సర్వాయి పాపన్న గౌడ్ గీతకార్మిక సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం జరిగిన ఆ సంఘం సమావేశంలో సంఘం మండల అధ్యక్షుడు పంతంగి వెంకన్నగౌడ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా కొంపల్లి శివకుమార్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా గుణగంటి శ్రీశైలంగౌడ్, పానుగుళ్ల మల్లేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా అంతటి గణేశ్‌గౌడ్ ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో పరిటాల రవికుమార్‌గౌడ్, నియోజకవర్గ అధ్యక్షుడు కొంపల్లి శ్రీనువాస్‌గౌడ్ పాల్గొన్నారు.

మనుధర్మశాస్త్ర ప్రతుల దహనం


మనుధర్మశాస్త్ర ప్రతులను దహనం చేస్తున్న నాయకులు

నకిరేకల్ : బహుజన మహాసభ ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలో బుధవారం రాత్రి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మనుధర్మ శాస్త్ర ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో బహుజన మహాసభ జిల్లా అధ్యక్షుడు చెట్టుపల్లి కాశీరాం, అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తిరుగుడు రవియాదవ్, బొల్లికొండ లింగయ్య, కాటేపల్లి శ్రీరాములు, గిరిప్రసాద్, సైదులు పాల్గొన్నారు.

గుత్తాను కలిసిన పూర్వ విద్యార్థులు


గుత్తా సుఖేందర్‌రెడ్డితో మునుగోడు పాఠశాల పూర్వ విద్యార్థులు

మునుగోడు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు త్వరలో నిర్వహించనున్న ఆత్మీయ సమ్మేళనానికి హాజరుకావాలని బుధవారం శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని నల్లగొండలో కలిసి కోరారు. పాఠశాలలో విద్యనభ్యసించిన ప్రతి ఒక్కరికీ ఆహ్వానం పలుకుతున్నామని, అందులో భాగంగా మునుగోడు ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన గుత్తా సుఖేందర్‌రెడ్డిని కూడా ఆహ్వానించామని తెలిపారు. గుత్తాను కలిసిన వారిలో మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి, పాలకూరి నర్సింహగౌడ్, బట్టపోతుల ప్రదీప్, రావిరాల కుమారస్వామి, బండారి వెంకన్న, పల్లెర్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత వైద్య శిబిరం


మందులు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని శివాజీనగర్ ఏకలవ్య స్కూల్‌లో వికాస తరంగిణి, సేవాభారతి సంయుక్తంగా మహిళా ఆరోగ్య వికాస్ హైదరాబాద్ వైద్యులతో ఆధ్వర్యంలో బుధవారం మహిళలకు ఉచితంగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యంపట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. వైద్యశిబిరాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈసందర్భంగా సుమారు 200 మంది మహిళలకు బ్రెస్ట్ క్యాన్సర్, సెర్విక్స్ క్యాన్సర్ అవగాహన, క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం మహిళలకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు జీకే.చారి, కేఆర్.చారి, డాక్టర్ రవికుమార్, డాక్టర్ సిందూర, డాక్టర్ రామ్ కుమార్, వికాస తరంగిణి జిల్లా బాధ్యులు ఎస్.ఈశ్వర్‌రెడ్డి, వై.సుజాత, వి.రాజేశ్వర్, నల్ల గొండ శాఖ అధ్యక్షురాలు చొక్కారపు మాధవి, దుర్గలక్ష్మి, సరస్వతి, సువర్ణ, సేవాభారతి సభ్యులు తోగో టి రమేష్, భీమనపల్లి శ్రీకాంత్, గుంటి రామకృష్ణ, సంకటి వీరేష్ తదితరులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు


కేతేపల్లి: రాయపురం చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీరేశం


నల్లగొండటౌన్ : కేక్ కట్ చేస్తున్న బిషప్ సమర్పన్ కుమార్

నల్లగొండటౌన్: మర్రిగూడలోని కల్వరి కరుణ చర్చిలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిషప్ సమర్పణ్‌కుమార్ క్రీస్తు బోధనలు వినిపించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి దుస్తులు పంపిణీ చేశారు. రెవరెండ్ డా.ఝాన్సీరాణి, రామకృష్ణ, సురేష్, టైటస్, ప్రసాద్, మమత, కొండయ్య, జానేష్, ప్రదీప్, అబ్రహం, జయరాజ్, శాలుం, అభిషేక్, జస్సీ, జాన్, అఖిల్ పాల్గొన్నారు.

రామగిరి(నల్లగొండ): క్రిస్మస్ సందర్భంగా బుధవారం నల్లగొండ పట్టణంలోని సుందరయ్యకాలనీలో గల షాలోమ్ వర్షిప్ సెంటర్‌లో డాక్టర్ సుధీర్ కుమార్ ఏసుక్రీస్తు సందేశం అందజేశారు. కార్యక్రమంలో జ్యోతి, ప్రభుదాస్, కిరణ్, శేఖర్‌రెడ్డి, లాజరస్, డేవిడ్, సంజీవ్, ఇందిరా, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

గ్రేస్ ఇవాంజెలికల్ బాప్టిస్ట్ చర్చిలో...

నల్లగొండ పట్టణంలోని గ్రేస్ ఇవాంజెలికల్ బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెవరెండ్ డాక్టర్ కె.మోజెస్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో రెవరెండ్ కె.శాంతివర్ధన్ క్రీస్తు సందేశాన్ని అందజేశారు. ఎం.ఆనందమయ, పి.విలియమ్ కేరి, ఎమ్.సుదర్శనం, కె. శేఖర్, ఫిలిప్పిరెడ్డి, సురేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కవనెంట్ చర్చిలో...

నల్లగొండ పట్టణంలోని కవనెంట్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. రెవరెండ్ జి.సాల్మన్ గ్రేస్ క్రీస్తు సందేశాన్ని అందజేశారు. తేజ, రాజు, యోహోవా, నరేష్, నాని, విజయ్, రూతు, మాధవి పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఏఎస్పీ

నల్లగొండ టౌన్: క్రిస్మస్ సందర్భంగా బుధవారం నల్లగొండలోని హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చిలో నిర్వహించిన వేడుకల్లో ఏఎస్పీ రాములునాయక్ పాల్గొని కేక్ కట్‌చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పాస్టర్ పీఆర్ డేవిడ్ క్రిస్మస్ సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో పాస్టర్స్ డేనియల్, వినోద్ కుమార్, క్రైస్తవులు పాల్గొన్నారు.

తిప్పర్తిలో..

తిప్పర్తి : క్రిస్మస్ పర్వదినం సందర్భంగా తిప్పర్తి మండల కేంద్రంలోని మాజీ సర్పంచ్ జాకటి మోష నివాసంలో బుధవారం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ జూకూరి రమేష్, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు చింతకుంట్ల రవీందర్‌రెడ్డి, ముత్తినేని శ్యాంసుందర్, రొట్టెల రమేష్, కిన్నెర అంజి, నలపరాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కనగల్: క్రిస్మస్ పండుగ సందర్భంగా కనగల్ అపోస్తలుల చర్చిలో బుధవారం ప్రార్థనలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా కోఆప్షన్ మాజీ సభ్యుడు ఎండీ హాఫీజొద్దీన్ హాజరై పేదలకు దుస్తులు పంపిణీ చేసి అన్నదానం చేశారు. కార్యక్రమంలో పాస్టర్ సామ్యూల్ జేమ్స్ , పగిడిపాటి సత్తయ్య, మండలి పరమేష్ యాదవ్, తలారి జగాల్, జానయ్య, శ్రీరాములు, వేణు పాల్గొన్నారు.

నకిరేకల్‌లో..

నకిరేకల్ : పట్టణంలో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ నేత దైద రవీందర్, కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర జనరల్ సెక్రటరీ గాజుల సుకన్య శ్రీనివాస్ వేర్వేరుగా పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్‌గౌడ్, ఒకటో వార్డు కౌన్సిలర్ కందాల భిక్షంరెడ్డి, పాస్టర్లు వేముల హనోక్, జిల్లా శాంతి కుమార్ పాల్గొన్నారు.

చిట్యాలలో..

చిట్యాల: పట్టణంలోని పలు చర్చిల్లో క్రిస్మస్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు. సీసీటీ చైర్మన్ పోకల అశోక్ ప్రత్యేక ప్రార్థనలు చేసి కేక్ కట్ చేశారు. సీయోన్ చర్చిలో రేచల్ సేతు క్రైస్తవులతో ప్రత్యేక ప్రార్థనలు చేయించారు.

కేతేపల్లి మండలంలో..

కేతేపల్లి: క్రిస్మస్ వేడుకలను కేతేపల్లి మండలంలో క్రైస్తవులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఇనుపాముల, భీమారం, కేతేపల్లి, రాయపురం, చెర్కుపల్లి గ్రామాల్లో ఉన్న చర్చిల్లో మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం మధ్యాహ్నం వరకు ప్రార్థనలు కొనసాగాయి. రాయపురం చర్చిలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని కేక్‌కట్ చేసి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్త మంజులమాధవరెడ్డి, బొజ్జ చినవెంకులు, మాదాను ప్రాంచీసు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌యాదవ్, పసల ఆరోగ్యయ్య, మాదాను బాలస్వామి, అమర్, జోసఫ్, విజయ్‌రాజు, విజయ్‌కుమార్, ధనరాజ్, జోజప్ప, శౌరి, రాయప్ప పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండల వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలను బుధవారం క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. చిన్నపురి గ్రామంలోని నిష్కళంకమాత దేవాలయంలో ఫాదర్ గ్రెగోరీ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కొంక ప్రవీణ్, అలెగ్జాండర్, సాంసన్, రాయప్ప, మరయ్య, జోసఫ్, ఆంథోని, పాస్టర్లు మర్రి రాజు, అబ్రామ్, యేసురాజు, యహోవాదాసు, డేవిడ్, యాకూబ్, భాస్కర్, చెరుకు శ్రీనివాస్ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లిలో..

నార్కట్‌పల్లి : క్రిస్మస్ పండుగను మండలంలోని క్రైస్తవులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. నార్కట్‌పల్లిలోని జయరాజ్ ఫాదర్ చర్చిలో ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, దూదిమెట్ల సత్తయ్య, వడ్డే భూపాల్‌రెడ్డి, పాశం శ్రీనివాస్‌రెడ్డి, సట్టు సత్తయ్య, పుల్లెంల అచ్చాలు, దూదిమెట్ల స్రవంతి, మట్టిపల్లి శ్రీను, భారత్, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, మేడబోయిన రాంబాబు, మహేష్, వెంకన్న పాల్గొన్నారు.

మునుగోడులో..

మునుగోడు: మండల వ్యాప్తంగా బుధవారం క్రిస్మస్ పండుగను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. మునుగోడులోని ఏసునామకరణ చర్చిలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో భారీ కేక్‌ను కట్ చేసి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఫాదర్ ధనరాజ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, పాల్వాయి జితేందర్ రెడ్డి, సాగర్ల లింగస్వామి, పందుల నర్సింహ, ఎండీ అన్వర్, సింగం గిరి, దుబ్బ రవి, దుబ్బ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మండలంలోని పలు గ్రామాల్లో క్రైస్తవులు బుధవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.


రామగిరి (నల్లగొండ) : గ్రేస్ ఇవాంజెలికల్ బాప్టిస్ట్ చర్చిలో..


నల్లగొండ టౌన్ : పాటలు పాడుతున్న యువతులు


మునుగోడు : ఏసునామకరణ చర్చిలో..


కట్టంగూర్ : చిన్నపురి నిష్కళంకమాత చర్చిలో..


రామగిరి(నల్లగొండ): కవనెంట్ చర్చిలో..


కేక్ కట్ చేస్తున్న ఏఎస్పీ రాములునాయక్


రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణంలోని షాలోం వర్షిప్ సెంటర్‌లో..


నకిరేకల్ : సంతోష్‌నగర్‌లో..


చిట్యాల : సీయోన్ చర్చిలో..


నార్కట్‌పల్లిలోని చర్చిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం


కనగల్: కేక్ కట్ చేస్తున్న హాఫీజొద్దీన్


తిప్పర్తిలో..

ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయం


మిషన్ కాంపౌండ్ చర్చిలో మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

రామగిరి(నల్లగొండ): ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయమని రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో క్రిస్మస్ వేడుకల్లో మంత్రి పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతికి ప్రతిరూపమన్నారు. ఏసుక్రీస్తు బోధనలు ప్రతిఒక్కరూ పాటిస్తే హింసకు తావుండదన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ జీసస్ ప్రపంచానికి గొప్ప సందేశం ఇచ్చారన్నారు. అనంతరం బిషప్ కరణం ధమన్‌కు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, పాశం సంపత్‌రెడ్డి, వంగూరి లక్ష్మయ్య, చర్చి ఫాదర్ జోసెఫ్‌రెడ్డి, పురుషోత్తం, చర్చి ప్రెసిడెంట్ టీఎస్. క్రిస్టోఫర్, విలియమ్స్, దాసరి ప్రీతి ప్రశాంత్, కౌన్సిలర్లు మారగోని నవీన్‌గౌడ్, జూలకంటి శ్రీనివాస్, ఆమెర్, కరుణాకర్‌రెడ్డి, ఇబ్రహీం, సమద్, మోహన్‌బాబు, భాస్కర్, సంకు ధనలక్ష్మి పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్లు ప్రారంభించిన మంత్రి

నల్లగొండ టూటౌన్: పట్టణంలోని పెద్ద గడియారం సెంటర్‌లో రూ.10 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన భారీ హైమాస్ట్ లైట్లను బుధవారం రాష్ట్ర, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, గుమ్మల మోహన్‌రెడ్డి, కౌన్సిలర్ ఇంతియాజ్, బాబా, వంగూరి లక్ష్మయ్య, ఇబ్రహీం పాల్గొన్నారు.


హైమాస్ట్ లైట్ల ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి తదితరులు

మాజీ ప్రధాని వాజ్‌పేయికి నివాళి

చిట్యాల: వాజ్‌పేయి శత జయంతి వేడుకలను చిట్యాల, పెద్దకాపర్తి, గుండ్రాంపల్లి గ్రామాల్లో బుధవారం బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి ఫ్లెక్సీలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ మండల అధ్యక్షుడు పొట్లపల్లి నర్సింహగౌడ్, బీజేపీ చిట్యాల పట్టణ అధ్యక్షుడు కూరెళ్ళ శ్రీను, ప్రధానకార్యదర్శి గంజి గోవర్ధన్, చికిలంమెట్ల అశోక్, కన్నెబోయిన మహాలింగం, నరేష్‌గౌడ్, వెంకన్నగౌడ్, మైల పరమేష్, నరేష్, వాసుదేవ్, మల్లేష్, నర్సింహ, నాగచారి, సత్తయ్య, తిరుమలేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

చండూరులో..

చండూరు: దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని బుధవారం చండూరు పట్టణంలో బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బుడిగ జంగాల కాలనీలోని మంచినీటి ట్యాంక్‌ను శుభ్రం చేయడంతోపాటు ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ చండూరు పట్టణ అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు, పందుల సత్యం గౌడ్, కోమటి వీరేశం, నకరకంటి లింగస్వామి, మాదగోని నాగార్జున, బూతరాజు శ్రీహరి, బోడ ఆంజనేయులు, రావిరాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి వేడుకలను కట్టంగూర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి బీజేపీ మండల అధ్యక్షుడు పబ్బు వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళులర్పించారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండల వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి గున్నాల నాగరాజు, కోమటి భాస్కర్, పాదూరి వెంకట్‌రెడ్డి, బత్తిని నాగరాజు, పెద్ది సతీష్, హరికృష్ణ, పందుల యాదయ్య, చిట్టబోయిన అంజి పాల్గొన్నారు.

మునుగోడు: వాజ్‌పేయి జయంతిని మునుగోడులో ఘనంగా నిర్వహించారు. బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో మునుగోడు అంబేద్కర్ చౌరస్తాలో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్, అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్, అక్కినపల్లి సతీష్, మాజీద్, కొత్త శంకర్, పందుల యాదయ్య, రాము, నరేష్, రాములు పాల్గొన్నారు.

కనగల్‌లో..

కనగల్ : వాజ్‌పేయి జయంతిని కనగల్ మండల కేంద్రంలో దేశ బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు పులకరం భిక్షం, మండల ప్రధాన కార్యదర్శి దాసరి వెంకన్న, మండల ఉపాధ్యక్షుడు పంతంగి సైదులు గౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు గోశెట్టి భద్రమ్మ, మండల మహిళా ప్రధాన కార్యదర్శి పాలకూరి సరిత, బూత్ కార్యదర్శి పాలకురి శంకర్,సైదులు పాల్గొన్నారు.

మర్రిగూడ : వాజ్‌పేయి జయంతి వేడుకలను బుధవారం మర్రిగూడ మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన ఈద నరసింహ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబానికి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్‌ముదిరాజ్ బియ్యం, ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పాత్లావత్ రాజేందర్‌నాయక్, పందుల రాములుగౌడ్, గ్యార గోపాల్, బోయపల్లి రాజుగౌడ్, వెన్నమనేని శ్రీనివాస్‌రావు, గ్యార యాదగిరి, నర్ర పరమేష్, కుక్కల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.


మర్రిగూడ : వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేస్తున్న బీజేపీ నాయకులు


చిట్యాల : వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


చండూరు పట్టణంలో..


మునుగోడు : అంబేద్కర్ చౌరస్తాలో..


కనగల్‌లో..

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి


సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న మున్సిపల్ చైర్మన్, మార్కెట్ చైర్మన్

చిట్యాల: రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద మోహన్‌రెడ్డి అన్నారు. చిట్యాల మండలానికి సాగు నీటిని అందించే పిల్లాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి కాల్వల విస్తరణ పనులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.224 కోట్ల నిధులు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కాల్వ మరమ్మతు పనులకు నిధుల మంజూరుకు సహకరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, పట్టణ అధ్యక్షుడు జడల చినమల్లయ్య, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ, అయిలేష్, వనమా వెంకటేశ్వర్లు, మాధవరెడ్డి, బెల్లి సత్తయ్య, వెంకటేష్‌గౌడ్, అంజయ్య, కుమారస్వామి, విజయ్‌కుమార్‌గౌడ్, రామచంద్రం, యాదగిరి, ఇబ్రహీం, రాంరెడ్డి, రుద్రారపు శ్రీను పాల్గొన్నారు.

ఆర్ఎంపీల సమస్యలు పరిష్కరించాలి

చండూరు: గ్రామాల్లో పేద ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్న ఆర్ఎంపీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం చండూరు మండల అధ్యక్షుడు దంతూరి సాయిలు కోరారు. బుధవారం నల్లగొండలో జరిగిన సుశ్రుత గ్రామీణ వైద్య సంఘం 18వ వార్షికోత్సవ సభకు మండలంలోని ఆర్ఎంపీలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారి వాహనాన్ని సాయిలు జెండా ఊపి ప్రారంభించారు. ఆర్ఎంపీల సమస్యలు పరిష్కరించుకునేందుకు అందరు ఐక్యంకావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు నాగిళ్ల నర్సింహ, ప్రధాన కార్యదర్శి పోలగోని రమేష్, ఉపాధ్యక్షుడు నలపరాజు యాదగిరి, వెంపటి రవి, నెర్లకంటి రవికుమార్, సంగెపు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.


సభకు తరలివెళ్తున్న ఆర్ఎంపీలు

ఆరాధన ఉత్సవాలు

నకిరేకల్ : పట్టణంలోని అచల గురుమందిరంలో కరుణానంద(మంచుకొండ పాపయ్య) రాజయోగి ఆరాధన మహోత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. సద్గురు శ్రీపూర్ణానంద కర్నాటి పాండరమ్మ మాతాజీ తన శిష్యబృందంతో కీర్తనలు ఆలపించారు. స్వామీజీ చిత్రపటంతో ఊరేగింపు, జెండా పూజలు నిర్వహించారు. గురువులు మిట్టపల్లి కృష్ణమూర్తి, అబ్బాస్, మల్లికార్జున, ధనమ్మ, శ్రీదేవి, శివ, సుకన్యలు ప్రవచనాలు వినిపించారు. గురు మందిర నిర్వాహకులు మధుసూదన్, వెంకటలక్ష్మీ, రాజ్యలక్ష్మీ, నిర్మల, ప్రభావతి, పుష్ప, సోమనాథం, ఆంజనేయులు, గాంధీ పాల్గొన్నారు.